క్లుప్తంగా

క్రీడలతో స్నేహభావం

ఆదిలాబాద్‌టౌన్: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని సరస్వతి విద్యాపీఠం ప్రాంత శైక్షణిక్ ప్రముఖ నల్లచక్రవర్తుల కృష్ణమాచార్యులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో రాష్ట్రస్థాయి ఖేల్‌కూద్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రతిఏటా రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో దక్షిణమధ్య క్షేత్ర ప్రముఖ్ రావుల సూర్యనారాయణ, ఆదిలాబాద్ విభాగ్ అధ్యక్షుడు బజరంగ్ అగర్వాల్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

రుషి పంచమికి ఏర్పాట్లు

ఇంద్రవెల్లి: మండలంలోని అందునాయక్‌తండాలో కాలుబాబా, పాచు బాబా, జ్వాల ముఖి ఆలయంలో నిర్వహించే రుషి పంచమి ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు మహారాష్ట్ర నుంచి మథుర సమాజ్ భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి జ్వాలముఖి ఆలయంలో పూజలు చేస్తారని మహరాజ్ రాంసింగ్‌బాబా తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశం



సమావేశమైన సభ్యులు

బోథ్: బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశాన్ని బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో బోథ్ వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, వైస్ చైర్మన్ ఆడే వసంత్, సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడాలి



మాట్లాడుతున్న విలాస్

ఇచ్చోడ: సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్స్, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రసుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ సమస్యలు పరిష్కరించడంలో విఫ మైందన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జి ల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, చంద్రకళ, కల్లెపెల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే 'ఆది కర్మయోగి అభియాన్'

నార్నూర్: మారుమూల గ్రామాల అభివృద్ధి కోసమే ఆది కర్మయోగి అభియాన్ పథకం ఉపయోగపడుతుందని ఎంపీడీవో గంగాసింగ్ అన్నారు. బుధవారం మండలంలోని గుంజాల గ్రామంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజన కుటుంబాలు వారి ఆచారాలు, వారి జీవనశైలి పద్ధతులు చాలా పురాతనంగా ఉంటాయని, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే ప్రతీ సంక్షేమ పథకాల అందించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో తాడిహత్నూర్ కాంప్లెక్స్ ఎస్ఈఆర్పీ జాదవ్ రాజేశ్వర్, డీఎంటీ వసంత్‌రావు, ఎస్‌హెచ్‌వో తులసిరాం రాథోడ్, పంచాయతీ కార్యదర్శి రాధ, తదితరులు పాల్గొన్నారు.

బ్యాగులు, నోట్‌బుక్స్ పంపిణీ

తలమడుగు: మండలంలోని డోర్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చేయూత కార్యక్రమంలో భాగంగా స్కూల్ బాగ్స్, నోటు బుక్స్‌ను సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నావంతుగా బ్యాగులు, నోట్‌బుక్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ జాదవ్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్ ధనలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

ఆదిలాబాద్‌టౌన్: అటవీ శాఖ అమరవీరుల దినోత్సవాన్ని గురువారం మావల హరిత వనం పార్కులో నిర్వహించనున్నట్లు డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావు పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. అమరులైన ఇద్దరు బీట్ ఆఫీసర్ల కుటుంబసభ్యులను సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు అమర వీరులకు నివాళులర్పించి మౌనం పాటించడం జరుగుతుందని తెలిపారు.

ఐలమ్మ అడుగుజాడల్లో నడవాలి

- ఊరూరా 'చాకలి' వర్ధంతి
- నివాళులర్పించిన నాయకులు, అధికారులు



జైనథ్: నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు



నేరడిగొండ: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

జైనథ్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడవాలని రజక సంఘం నాయకులు, అధికారులు అన్నారు. బుధవారం 40వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ ఆత్రం నారాయణ మాట్లాడుతూ.. రైతుల సమస్యల కోసం ఆమె చేసిన సేవలు మరువలేవని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, అడ్డి రూకేష్ రెడ్డి, వికాస్, రాజు, పోచ్చన్న, రాజన్న పాల్గొన్నారు.

ఇచ్చోడ: చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని రజక సంఘం మండల అధ్యక్షుడు అరుగుల గణేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్యాంక్ బండ్‌పై ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు గంగాధర్, నారాయణ, భూమన్న, శేఖర్, పోతన్న, ప్రవీణ్, సురేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలో రజక సంఘం నాయకులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

నేరడిగొండ: తెలంగాణ సాయుధ పోరాటంలో రజకార్లను చీల్చిచెండాడిన చాకలి ఐలమ్మ జీవితం అందరికీ ఆదర్శమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని తేజపూర్ గ్రామంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూమి, భుక్తి కోసం, బానిస బతుకుల విముక్తి కోసం తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యేను రజక సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు.

తలమడుగు: మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఆశన్న మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఉక్కు మహిళ చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చంటి, తదితరులు పాల్గొన్నారు.



బోథ్: నివాళులర్పిస్తున్న నాయకులు



తలమడుగులో..



ఇచ్చోడలో..

అయిల్‌పాం రైతులను ఆదుకోవాలి

- ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తలమడుగు: అయిల్‌పాం రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని ఉండం గ్రామంలో జాదవ్ మహేశ్ పొలంలో అయిల్‌పాం మొదటిసారి కోతకు రావడంతో కోతను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాయితీపై ట్రాక్టర్లను అందజేయాలన్నారు. కేసీఆర్ ప్రారంభించిన అయిల్‌పాం పంటలను కోత కోయడం సంతోషంగా ఉందన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోనే మొదట కోతకు వచ్చిన ఉండం గ్రామ రైతు మహేశ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, మండల కన్వీనర్ వెంకటేశ్, శ్రీనివాస్ రెడ్డి, కేదారేశ్వర్ రెడ్డి, కిరణ్ కుమార్, తిరుమల్ గౌడ్, అభిరామ్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బజార్‌హత్నూర్: నిత్య జీవితంలో కొంత సమయాన్ని ఆధ్యాత్మికతకు కేటాయిస్తే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని మంజరంతండా గ్రామంలో కలుబాబా మందిరంలో మథుర సమాజం ఆరాధ్య గురువు ధర్యాప్‌సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రుషి పంచమి వేడుకలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు.

వాగు దాటి.. వైద్యం అందించి

బజార్‌హత్నూర్: మండలంలోని కొత్తపల్లి గ్రామం మండల కేంద్రానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. వర్షం వస్తే బంద్రేవ్ వాగు పొంగి ప్రవహిస్తుంది. అలాగే గ్రామానికి రోడ్డు, వాగుపై వంతెన నిర్మించ లేదు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భీంరావు తమ వైద్య సిబ్బందితో కలిసి నడుచుకుంటూ వాగు దాటి ట్రాక్టర్‌లో కొత్తపల్లి గ్రామానికి చేరి వైద్య శిబిరం నిర్వహించారు. 32 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ కల్యాణి, ఏఎన్ఎం అనిత, హెల్త్ అసిస్టెంట్ శంకర్, ఆశలు ద్రుపత, శకుంతల, సవిత, దుర్గ, అంగన్‌వాడీ టీచర్ సంగీత పాల్గొన్నారు.



బంద్రేవ్ వాగు దాటుతున్న వైద్య సిబ్బంది

సమస్యల పరిష్కారానికి కృషి

ఉట్నూర్‌రూరల్: విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎరుకుల నారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో ఉట్నూర్ డివిజన్ పరిధిలోని ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, ఇంద్రవెల్లి సిరికొండ, గుడిహత్నూర్ మండలాల ప్రజలకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం, మీటర్ సమస్యలు, బిల్లు సమస్యలు, అధికారులు పరిష్కరించడంలో జాప్యం, పేరు మార్పే సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, లకావత్ కిషన్, మర్రిపల్లి రాజగౌడ్, సీఈ జేఆర్ చౌహాన్, డీఈ సుభాష్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ నారాయణ

విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

తలమడుగు: మండలంలోని భరంపూర్ గ్రామంలో కుమురం భీం విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని బుధవారం తుడుందెబ్బ, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు తహసీల్దార్ రాజ్ మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఆదివాసీల కోసం పోరాటం చేసిన భీం విగ్రహం నిర్మిస్తామన్నారు. స్పందించిన తహసీల్దార్ గ్రామసభ ఏర్పాటు చేసి త్వరలోనే స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు జంగాల పోచన్న, భుజంగరావు, రామారావు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అధ్యాపకులకు సన్మానం

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తూ.. పీహెచ్‌డీ పట్టాలు పొందిన సరితరాణి, తిరుపతిలను బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సరితరాణి శ్రీరామనంద తీర్థ మారాట్‌వాడ యూనివర్సిటీ నాందెడ్‌లో కెమిస్ట్రీ సింథసిస్ క్యారెక్టరైజేషన్ అండ్ ఇన్విస్టిగేషన్ ఆఫ్ బయోలలాజికల్ యాక్టివిటీసీలో పీహెచ్‌డీ పట్టా పొందినట్లు తెలిపారు. తిరుపతి ఎఫెక్ట్ ఆఫ్ బిస్మత్ ఆక్సైడ్ ఆన్ ఫిజికల్ థర్మల్ స్పెక్ట్రోస్కోపిక్ అండ్ రేడియేషన్ సీలింగ్ ప్రాపర్టీస్ ఆఫ్ బోరేట్ బేసిక్ గ్లాసెస్' అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్ సబ్జెక్టులో పీహెచ్‌డీ పట్టా పొందారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అధ్యాపకులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

ఆదిలాబాద్‌టౌన్: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నూర్‌సింగ్‌ను సైన్స్ డిగ్రీ కళాశాల లెక్చరర్లు సన్మానించారు. రాష్ట్రస్థాయి ఉత్తమ లెక్చరర్ అవార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంగీత, లెక్చరర్లు జగ్‌రాం, సంతోష్ కుమార్, వెంకటేశ్వర్లు బుధవారం కళాశాలలో సన్మానించారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఇచ్చోడ: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. బుధవారం మండలంలోని గేర్జంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కుమురం భీం విగ్రహానికి నివాళులర్పించి, రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. గత పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన వారికి ఇండ్లు, రేషన్‌కార్డులు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు అందచేసిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో నాయకులు ఆడే గజేందర్, కుంర సత్యవతి, కోటేశ్వర్, ఆనందర్‌రావు, జాలైజాకు, మెహరాజ్ అహ్మద్, బత్తుల అశోక్, ముస్తాఫా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సోయం బాపూరావు

దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి

నేరడిగొండ: నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. ఇచ్చోడ మండలం ముఖ్రా(బి) గ్రామస్తులు నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు అడోప్ ప్రకాష్, ఈట సునీల్, పరమేశ్వర్, హుస్సేన్ ఖాన్, స్వామి, సాయినాథ్, సంతోష్, కరణ్, విజయ్, దీపక్, రాజు, తరుణ్, పాండే, ప్రకాష్, సందీప్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.



ఆడే గజేందర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి


ఆదిలాబాద్‌టౌన్: ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మెట్‌పెల్లివార్ శ్రీధర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులకు కళాజాత ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అతీఖ్ బేగం, వైస్ ప్రిన్సిపాల్ రఘు గణపతి, యాఖుబ్ అలీ, అనిత, రేఖ, స్వప్న, చంద్రకాంత్, నరేష్, బోధన సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారి శ్రీధర్

పనుల్లో నాణ్యత పాటించాలి

నార్నూర్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ కళాశాల పనుల్లో నాణ్యత పాటించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి గణేష్ కుమార్ జాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఆయన కళాశాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విద్యార్థుల హాజరు పట్టిక అడ్మిషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన చేయాలన్నారు. సూపరింటెండెంట్ షేక్ మోసిన్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట కేశవులు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గణేష్ కుమార్

సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి



ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో నాయకులు

ఇంద్రవెల్లి: మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్యా జాన్సన్‌నాయక్‌లు అన్నారు. బుధవారం మండలంలోని ఏమాయికుంట గ్రామంలో నిర్వహించిన రుషి పంచమి ఉత్సవాల్లో పాల్గొన్నారు. మథుర భక్తులతో కలిసి చేసిన నృత్యం చేశారు. భక్తిభావంతో పండుగలను జరుపుకోవడం ఎంతో గొప్పగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, మారుతి డొంగ్రె, మహ్మద్ అంజద్, షేక్ సుఫీయన్, మోహన్‌నాయక్, బాల్‌సింగ్, మీర్జా జిలానిబేగ్ పాల్గొన్నారు.

వీధి కుక్కలను నియంత్రించాలి

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని 12వ వార్డు న్యూ హౌజింగ్‌బోర్డు, భగవతి నగర్, అగ్రజా టౌన్‌షిప్, ఎంప్లాయిస్ కాలనీ, కెసీపీ గార్డెన్, రాంనగర్, అంజనేయ నగర్‌లలో వీధి కుక్కల బెడద ఇబ్బందిగా మారిందని కాంగ్రెస్ నాయకుడు జాదవ్ శ్రావణ్ కుమార్ అన్నారు. కుక్కల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కమీషనర్ సీవీఎన్. రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీల్లోని విధుల్లో స్వైరవిహారం చేస్తూ.. దాడులు చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో శివన్న, దీక్షిత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

నేరడిగొండ: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌సింగ్ అన్నారు. బుధవారం నేరడిగొండ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, కేసులు, కోర్టు మానిటరింగ్ సిస్టమ్‌ను పరిశీలించారు.

బురదలో కూరుకుపోయిన లారీ

బజార్‌హత్నూర్: మండలంలోని కొలారి గ్రామం వద్ద ఇచ్చోడ సొనాల ఆర్‌అండ్‌బీ రహదారిపై గల కొత్తగా నిర్మించిన వంతెనకు ఇరువైపులా పోసిన గ్రావెల్ బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి బురదమయం మారింది. ఇటుక లోడుతో సొనాల వైపు వెళ్తున్న లారీ బురదలో కూరుకుపోయింది. ఈంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఇంద్రవెల్లి: అంబులెన్స్ వాహనాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంచి, మెరుగైన వైద్య సేవలు అందించాలని జీవీకే సంస్థ ప్రోగ్రాం మేనేజర్ సమ్రాట్ అన్నారు. బుధవారం మండలంలోని ముత్నూర్ గ్రామంలో 108 అంబులెన్స్‌లను తనిఖీ చేశారు. అంబులెన్స్ పనితీరు, పరికరాలను పరిశీలించారు. అత్యవసర సమయంలో స్పందించి మెరుగైన వైద్యం అందేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్, 108 పైలెట్ నాందేవ్, రాజేశ్, ఈఎంటీలు కైలాస్, విజయ్ పాల్గొన్నారు.



అంబులెన్స్ పరికరాలను పరిశీలిస్తున్న ప్రోగ్రాం మేనేజర్

కేజీబీవీ ప్రత్యేకాధికారిపై చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: నార్నూర్ కేజీబీవీ ప్రత్యేకాధికారిపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సిడాం సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. విద్యార్థినులకు నాసిరకంగా భోజనం పెడుతూ.. వారి ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. జిల్లా అధికారులు కేజీబీవీని తనిఖీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో రాకేశ్, జ్యోతిరాం, శంభు, రవి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్‌గా కేశవ్

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో నిర్వహించిన వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా గేడం కేశవ్, వైస్ చైర్మన్‌గా సలాం వరుణ్, సమన్వయకర్తగా మడావి గణేష్, కోశాధికారిగా ఆత్రం నగేశ్, కో కన్వీనర్లుగా సిడం సాయి, కోట్నాక్ సక్కులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా కేశవ్ తెలిపారు.

ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు

ఆదిలాబాద్‌టౌన్: ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని రిమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత అన్నారు. ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం రిమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో మూడో సంవత్సరం నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మానసిక రోగులను గమనిస్తూ ఉండాలన్నారు. కుటుంబీకులు వారి ప్రవర్తనను గమనించి ప్రేమగా మాట్లాడటం, సమస్యలను తెలుసుకోవడం, ఓదార్చడం, శుభకార్యాలకు తీసుకెళ్లడం వంటివి చేపట్టాలని, మానసిక వైద్యులకు చూపించాలని సూచించారు. కార్యక్రమంలో నర్సింగ్ లెక్చరర్లు అన్నపూర్ణ, మెర్సీ, నళిని, షారున్, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

భాగవతాన్ని చేతితో రాసిన విద్యార్థి

బోథ్: మండల కేంద్రానికి చెందిన నమలికొండ సుజయ్ కుమార్ శర్మ చేతితో భాగవతాన్ని రాసి తన అసాధారణ ప్రతిభను ప్రదర్శించాడు. ప్రస్తుతం తిరుపతిలోని కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలోని ఇంటిగ్రేటెడ్ వేద పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సుజయ్, ఇంగ్లిష్ మీడియంతో పాటు వేద విద్యను కూడా అభ్యసిస్తున్నాడు. వివిధ విభాగాల పోటీల్లో భాగంగా, సుజయ్ ఈ భాగవతాన్ని స్వయంగా రాసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అతని ప్రతిభకు మెచ్చి కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వారు సుజయ్‌కి ప్రశంసా పత్రంతో పాటు రూ. 3,000 నగదు బహుమతిని అందజేశారు.

'వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తా'

ఆదిలాబాద్‌టౌన్: వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలంగాణ స్టేట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ రాష్ట్ర అధ్యక్షుడు జనగం సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ రావడం, ప్రజలు ఆన్‌లైన్ వ్యాపారం చేయడంతో చిన్న వ్యాపారులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లిష్ లెక్చరర్ పోస్టును గెస్ట్ లెక్చరర్ ద్వారా భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అతీఖ్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12న అభ్యర్థులు కళాశాలలో నేరుగా హాజరు కావాలని సూచించారు. పీహెచ్‌డీ, నెట్‌సెట్ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఆదిలాబాద్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆదిలాబాద్ : కె.రమేష్ - 8019715058
బోథ్ : ఖాజా మొయినోద్దీన్ - 7997958184
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899